# నేడు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**బోనకల్, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి):** నేడు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు, ముందుగా రావినూతల నుంచి చిన్నబీరవల్లి వరకు 3కోట్ల 33లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు,అనంతరం జానకిపురం నూతన గ్రామ పంచాయతీ భవనానికి,అంగన్వాడి భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం తోటికుంట్ల గ్రామంలో 66లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనన్నారు, తిరిగి జానకిపురం గ్రామానికి చేరుకొని బోనకల్, మధిర మండల అధ్యక్షులు బూత్ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశంలో పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలకు దిశానిర్దేశం చేయనున్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 27 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 6




## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

# స్ఫూర్తిదాయకం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్ర వారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని,జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీరవనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు

మిగతా 2 లో...




## కష్టపడి చదవండి...

# బంగారు భవిష్యత్తు మీదే...

మెగా టీచర్స్,పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఎమ్మెల్యే రాగమయి**

**సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి):** విద్యార్థి దశలోనే కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు మీదే అవుతుందని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యా కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శాసన సభ్యురాలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అండగా,సకల సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి మీకు అందిస్తుందని, ప్రతి ఒక్కరూ కష్టపడి,ఒక గోల్ పెట్టుకొని చదువుకుంటే బంగారు భవిష్యత్తు మీదే అవుతుందని, ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో మన సత్తుపల్లి సంబంధించిన వారే ఉద్యోగాలు సంపాదించడం, వారినే ఆదర్శంగా తీసుకోవచ్చని అన్నారు. కళాశాలకు సంబంధించిన

మిగతా 2 లో...



## ఖమ్మం కలెక్టరేట్ లో

# ఘనంగా బతుకమ్మ వేడుకలు


**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆరో రోజు శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లో మార్కెటింగ్, వ్యవసాయ,ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అలిగిన బతుకమ్మ వేడుకలలో మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకలలో భాగంగా ప్రత్యేకంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ తల్లికి పసుపు కుంకమలతో పూజలు చేశారు. బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆట, పాటలతో ఎమ్మెల్యే సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో

మిగతా 2 లో...

# ఆర్టీసీ బస్సులలో ప్రయాణించండి...

## -బహుమతులు పొందండి

**సత్తుపల్లి, సెప్టెంబర్26, (ప్రజాజ్యోతి):** దసరా పర్వదినం సందర్భంగా డీలక్స్,సూపర్ లగ్జరీ,లహరి నాన్ ఎసి, మరియు అన్ని రకాల ఏసి బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు లక్కీ డిప్ ద్వారా ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 27 వ తారీఖు నుండి అక్టోబర్ 6 వ తేదీ వరకు ఏ రోజైనా ప్రయాణం చేసి టికెట్ వెనకాల మీ పేరు, ఫోన్ నెంబర్లు రాసి బస్ స్టేషన్లలో ఏర్పాటుచేసిన లక్కీ డిప్ బాక్స్ లలో వేయాలని ఆమె కోరారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం, ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ సూచనలతో సత్తుపల్లి, వి. ఎం.బంజర, కల్లూరు,



డిపో మేనేజర్ ఊటుకూరి సునీత

మిగతా 2 లో...

## కష్టపడి చదవండి.. బంగారు భవిష్యత్తు మీదే... ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

అన్ని సౌకర్యాలని ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులకు కావలసిన యూనిఫామ్, బుక్స్,కాస్మోటిక్ చార్జెస్, డైట్ చార్జెస్ అన్నిటిని మంచిగా అందిస్తున్నామని, విద్యార్థులు ప్రతి విషయాన్ని తమ తల్లిదండ్రులతో చర్చించుకునే విధంగా విధంగా,పిల్లలు స్వేచ్ఛగా ఉండాలని తెలియజేశారు. మొబైల్ ఫోన్ అవసరం మేరకు వినియోగించాలని, మంచిని గ్రహించి చెడును వదిలేయాలని, చదువుద్వారా మంచి ఉద్యోగం సంపాదిస్తే సమాజం,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు వస్తుందని తెలియజేశారు. అనంతరం కళాశాలలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలకు ఆమె పాల్గొని, విద్యార్థులు,అధ్యాపకులు అందరూ కలిసి ఆటలాడి, పాటల పాడి,ఘనంగా బతుకమ్మ వేడుకలను ముగించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్యలక్ష్మి, లలితమ్మ, ప్రమీల,వనజరన్, కల్పన, సత్యనారాయణ,కృష్ణవేణి, రామారావు,శ్వేత,సమ్మక్క, శిరోమణి,సౌజన్య,సీత, లతోపాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,విద్యార్థులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సులలో ప్రయాణించండి...

(మొదటి పేజీ తరువాయి...)

అశ్వరావుపేట బస్టాండ్లలో ప్రత్యేకంగా లక్కీ డిప్ బాక్సులను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. రీజియన్ పరిధిలో లక్కీ డిప్ ద్వారా మూడు బహుమతులు అందించనున్నట్లు ఆమె వివరించారు .మొదటి బహుమతి 25వేల రూపాయలు, రెండవ బహుమతి 15వేల రూపాయలు, మూడవ బహుమతి 10వేల రూపాయలు గా ఉన్నతాధికారులు నిర్వహించడం జరిగిందని, దసరా పండుగ వేళ ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో(డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఎసి, అన్ని రకాల ఏ.సి బస్సులలో) ప్రయాణించి ప్రత్యేక బహుమతులు పొందవచ్చునని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీకి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఖమ్మం కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు





(మొదటి పేజీ తరువాయి...)

తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ,పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కార్యదర్శి ఆంజనేయులు, వైరా మార్కెట్ కార్యదర్శి మొహసీన్ సుల్తానా, మార్కెటింగ్ శాఖ సిబ్బంది రామకృష్ణ,సాదిక్,యశోద, పద్మ, శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి...)



పోరాడిన మహనీయుల స్ఫూర్తి,త్యాగాలు,గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి,తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్,జక్కుల వెంకటరమణ,కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న,పడిగల కృష్ణవేణి,కృష్ణారావు,రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను,అన్నారపు వెంకటేశ్వర్లు,బాసటి హనుమంత రావు, మాచర్ల వేలాద్రి,మేకల సుగుణ రావు,అమరగాని వెంకటేశ్వర్లు,కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయ కుమార్, కత్తి నెహ్రూ గౌడ్,దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి,మల్లపు సోమరాజు,దుంపటి నగేష్,మాచర్ల వేలాద్రి,బీరెల్లి సీతా రాములు, దొనకొండ ముత్తయ్య, వట్టికోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది,వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయ కులు, ప్రజ లు, త దిత రులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

- **అమ్మవారికి రూ.16.50 లక్షలతో అలంకరణ**
- **కుంకుమ పూజకు హాజరైన మహిళలు**

**పాలేరు ఆర్సీ సెప్టెంబర్26 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ధనలక్ష్మికి భక్తులు ఘనంగా పూజలు చేశారు.

### రూ.9లక్షలతో అమ్మవారికి అలంకరణ



జీళ్ళచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి భజనమండలి ఆధ్వర్యంలో కొత్త బజార్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద అమ్మవారికి రూ.9లక్షలతో అలంకరించారు. 500, 100, 50, 20 నోట్లు, 10, 5 రూపాయల బిల్లలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం రాత్రి ఏర్పాటు చేసిన కుంకుమ పూజకు భారీగా మహిళలు హాజరైయ్యారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణి చేశారు.

### రూ.7.50 లక్షలతో అలంకరణ..



జీళ్ళచెరువు గ్రామంలోని రామాలయం బజారులో శ్రీ శ్రీ రామభక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవరోజు ధనలక్ష్మి అవతారంలో భాగంగా అమ్మవారికి రూ.7.50 లక్షలు డబ్బులో అమ్మవారికి అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణి చేశారు.

## ఖమ్మం తెలంగాణ భవన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో అక్షరాలా చిరస్మరణీయంగా నిలిచిన వీర నారి చాకలి ఐలమ్మ జయంతిని ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించినారు. అనంతరం ఆమె జీవిత విశేషాలను వివరిస్తూ, సామాజిక న్యాయ సాధనలో ఆమె పాత్రను గుర్తు చేస్తూ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు,ఐలమ్మ సేవలను స్మరించుకుంటు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ,చాకలి ఐలమ్మ గారు వెట్టి చాకిరి వ్యతిరేకంగా, భూమి హక్కుల కోసం పోరాడిన తొలి మహిళా యోధురాలు. ఆమె ధైర్యం,త్యాగం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆమె నిబద్ధత ఈ తరం నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆమెను స్మరించుకోవడం అంటే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గౌరవించడం."అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,పగడాల నాగరాజు, మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణారావు, వుబ్బలపల్లి నిరోషా,ఉద్యమకారులు పగడాల నరేందర్,నెమలికొండ వంశీ, ఆసిఫ్ అహ్మద్,నాగుల్ మీరా, నాయకులు వెంకట్,ఉస్మాన్, యలమద్ది రవి, షేక్ షకీన,ఇంటి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూమి కోసం, తెలంగాణ కోసం పోరాటం చేసిన మహానుభావురాలు అని, ఆమె త్యాగ ఫలితాలతోనే మనం దరం ప్రశాంతంగా ఉన్నామని,ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,రజక సంఘం, నాయకులు,అభిమానులు ఉన్నారు.



# ఖమ్మం నగరపాలక సంస్థలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, నగర మేయర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.ముందుగా కమిషనర్,మేయర్, సిబ్బంది చాకలి ఐలమ్మ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సామాజిక న్యాయం,ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని, మహిళా శక్తి యొక్క మహోన్నత స్థానాన్ని చాటారని పేర్కొన్నారు. మేయర్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ త్యాగం, ధైర్యసహసాలు, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొని, చాకలి ఐలమ్మ గారి సేవలను స్మరించారు.



## భక్తిశ్రద్ధలతో ఘనంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రఘునాధపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో గ్రామాలలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం ఐదవ రోజుశ్రీ మహాలక్ష్మి అవతారం రూపినిగా భవానిలో మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసా దాలు స్వీకరించారు. పలు చోట్ల అన్నదానాలు నిర్వహించారు.

## లాభాల వాటా ప్రకటించడం పట్ల హర్షం ఐఎన్టియుసి

- సీఎం,రాష్ట్రమంత్రులు చిత్రపటాలకు పాలాభిషేకం



**సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి ):** సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు సంస్థకు ఈ ఆర్థిక సంవత్సరం వచ్చిన ప్రాఫిట్ నుండి మెరుగైన లాభాల వాటాను రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ప్రకటించటం పట్ల శుక్రవారం ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో జే.వి.ఆర్ ఓసి లో కృతజ్ఞతసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ పాల్గొని జే.వి.ఆర్ ఓసి లో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ కార్మికుల పక్షపాతి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క, రాష్ట్ర మంత్రులు,ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ చిత్రపటాలకు ఐఎన్టీయూసీ కార్యకర్తలు, ఉద్యోగులు పాలాభిషేకాలు నిర్వహించారు. సింగరేణి సంస్థ లాభాల్లో ఉంచుటకు కృషిచేసిన కార్మికుల కుటుంబాల్లో ఆనందం నింపీ లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ లకు కార్మికుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్మిక వర్గం శాశ్వతంగా గుర్తుంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్, సీతారామరాజు,అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీలు కోటి, ఐ.వి.రెడ్డి,నాయకులు రషీద్,దావూద్,మురళి, గౌస్,రాజు,శ్రీనివాసరావు, ఏవి రావు ,కిషన్ రావు, రామచందర్,నరేందర్ , పొట్టి కిరణ్,బిచ్చు ,వంశి రెడ్డి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు,డి.ఎల్.ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసీ లో ఘనంగా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు

- మహా అన్నదానంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు.

**సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు ,మేనేజర్ రామకృష్ణ ల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్,ఫిట్ సెక్రటరీ బాలాజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కిష్టారం ఓపెన్ కాస్ట్ శ్రీ దుర్గా దేవి అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో నవరాత్రులలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి , దసరా సంబరాలు చేసుకోవాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సింగరేణి ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.యర్ ఓసి ) నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ – సి. హెచ.పి )చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి ,ఆవునూరి.రాజేశ్వరరావు , డి.శ్రీనివాస్ ,అఫ్రోజ్ , రాంసాగర్, నజీర్, అన్వర్, హమీద్, కొమురయ్య , గుడిపల్లి శ్రీనివాస్ , అజ్మత్ , మేడిపల్లి శ్రీనివాస్ , ఏం.రాజశేఖర్, తిరుమల రావు, జి.అరుణ్ ప్రకాష్ , బాజీ,సాహెబ్,పొట్టి కిరణ్, రామచందర్,నరేందర్,వి. శ్రీనివాస్ , శ్రీకాంత్ , రాజేందర్,శ్రీధర్,షడ్రక్ బాబు, ఇతర ముఖ్య నాయకులు,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలో స్థానిక శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ శుక్రవారం పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పేరెంట్స్,అధ్యాపకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహించి అనేక నిధులు ఖర్చు పెడుతుంది, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా వారి జీవితాలను నాశనం చేసుకోకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బస్టాండ్ సెంటర్లో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇటీవల కారేపల్లి లో వివిధ కారణాల తో మృతి చెందిన వారి ఇంటికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అంతకుముందు కారేపల్లి లోని దుర్గామాత మండపాలలో జరిగిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక సైగ భాష నేర్చుకొనుటకు వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు శ్రీనివాసరెడ్డి అదనపు కలెక్టర్ రెవిన్యూ, రామ్ గోపాల్ రెడ్డి జిల్లా సంక్షేమ అధికారి ఖమ్మం ఆవిష్కరించుయున్నారు.ఇట్టి కార్యక్రమము నందు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారము గ్రీవెన్స్ నందు బదిరి భాష తెలిసిన ఒక ట్రైనర్ను ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయము గోడమీద బదిరులకు సంబంధించిన సైగ భాష పోస్టర్ పెయింటింగ్ వేయిస్తామని తెలియజేసినారు.అంతర్జాతీయ బదురుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసినారు ఇట్టి కార్యక్రమం నందు ఖమ్మం జిల్లా నుండి బదురుల ఉద్యోగులు నిరుద్యోగ బధిరులు వందమందికి పైగా హాజరైనారు.

## బైబిలు మిషను చర్చి ఆధ్వర్యంలో రగ్గులు పంపిణి

- 100 మందికి రగ్గులు పంపిణీ చేసిన పాస్టర్ వరప్రసాద్



**సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి ):** బైబిలు మిషను కర్మెలు షారోను సొగ సు మహిమాలయము 26 వార్షికోత్సవమును పురస్కరించుకొని రెవ. బి. రాకడ యేసురత్నం మెమోరియల్ ట్రస్ట్ నిర్వహణలో సత్తుపల్లి బస్ స్టాండ్ లోని, పరిసర ప్రాంతములోని అనాదలైన వృద్దులకు, యాచకులకు సుమారు 100 మందికి రగ్గులు పంపిణీ చేశారు. దోమల కాలమును, రాబోయేచలి కాలము ను దృష్టిలో ఉంచుకొని బైబిలు మిషను చర్చి నిర్వహకులు రెవ. బేతంపూడి. వరప్రసాద్ గారు ఆధ్వర్యంలో రగ్గులు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాధలను ఆదరించండి అని యేసు క్రీస్తు ప్రభువు చెప్పిన మా టను ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమమును చేపట్టాము అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు మా సంఘ సభ్యులు పి. రోజా,కె. మేరిరత్నం ,కె. బాగ్యరాజు సి. హెచ్. సుజాత, యనమాల. అజయ్, ఆర్థికంగా సహాయం చేశారు. ఈ కార్యక్రమములో శ్రీమతి. బేతంపూడి దేవమణి, శ్రీమతి. బి. జబ్బి కేథరిన్, నోయల్, రినిష్కా, మరియుసంఘ పెద్దలు. శ్రీ. బి. స్టీఫెన్ దాస్,వై. నీరీక్షణ రావు, కె. పౌల్ రాజ్ ,టి. విక్టర్ పాల్ ,కె. కృపానందం శ్రీమతి. వి. వల్లిపద్మ, బి. వెస్లీ ,మద్దిరాల బాలస్వామి,సన్నిది పరు లు,మహిమ జ్యోతి, యేసమ్మ, దానమ్మ, తేరోజమ్మ, వజ్రమ్మ,బేబి, ఆరోగ్యమ్మ, ప్రమీల, సంఘ సభ్యులు పాల్గొన్నారు. వచ్చిన వారందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్న హక సమావేశం

- వి ఆర్ బంజార్ లో బూతు కమిటీ సభ్యులతో సమావేశం

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల సన్నాహక సమావేశం లో పాపటపల్లి ఎంపీటీసీ పరిధిలోగల వి ఆర్ బంజార్ గ్రామం లో ముఖ్య నాయకులు బూతు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వి ఆర్ బంజార్ ఇంచార్జి పాకలపాటి శేషగిరి పాపటపల్లి ఎంపీటీసీ,ఇంచార్జ్ ఎండీ ఖాదర్ బాబా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కలసి కట్టుగా పని చేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధిలో భాగంగా తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం లో ఉన్న ఏకైక మండలం రఘునాథపాలెం మండలం ఈ మండలం అభివృద్ధికి ఎన్నడు లేని విధంగా ఈ 22 నెలల పాలనలో ఎవరు ఊహించని విధంగా నిధులు సమకూర్చి అభివృధి చేశారు. ఈ సంక్షేమం అభివృద్ధి నీ గ్రామం లోని ప్రతి ఇంటికి తీసుకెళ్లి వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్క కొండలరావు,గూగులోత్ రాములు,పి. మహేష్, జోల నరేంద్రబాబు, భూక్యా రాములు,ఎండీ.సైదులు,కోడి చంద్రయ్యా,జూకంటి నాగ చారి తదితరులు పాల్గొన్నారు.



# 42% రిజర్వేషన్ అమలకు బీ సీ హక్కుల కై పోరాడుదాం చలో ఖమ్మం

- కల్లూరు మండలం నుండి భారీగా తరలి వెళ్లిన బీసీ సోదరులు.



**కల్లూరు సెప్టెంబర్ 26(ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డులో చాకలి ఐలమ్మ జయంతి రోజున ఆమె పోరాట స్ఫూర్తితో శుక్రవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి ఖమ్మం కలెక్టరేట్ లో జరిగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా కల్లూరు మండలం నుండి భారీగా తరలిన బీసీ సోదరులు మరియు బిసి నాయకులు. విద్య ఉద్యోగం రాజకీయ రంగాల్లో 42% చట్టబద్ధమైన రిజర్వేషన్ల అమలు చేయాలని బీసీలకు సంబంధించిన 14 ప్రధాన డిమాండ్ల కోసం ఖమ్మం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్షల్లో పాల్గొనేందుకు దీక్ష శిబిరానికి కల్లూరు మండల వ్యాప్తంగా బీసీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీ సీ లకు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఉభయ జిల్లాల వ్యవసాయ మార్కెట్ ఫోరం అధ్యక్షులు అధ్యక్షులు భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సంఘీభావంగా మద్దతు తెలిపారు కల్లూరు మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి చెన్నూర్ కాంగ్రెస్ నాయకులు కె.వి.ఆర్ చౌదరి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, మట్టా రామకృష్ణ, రాజ బోయిన శ్రీనివాస రావు, పెద్ద బోయిన శ్రీనివాస్, మైనార్టీ సభ్యులు ఎస్.కె తురాబ్ అలీ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీను, సత్తుపల్లి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆళ్లకుంట నరసింహారావు వడ్డెర, బీసీ సంఘం మండల నాయకులు బొడ్డు కృష్ణ గౌడ్, మండల కమిటీ అధ్యక్షులు బయ్యారపు నరేంద్ర కాపు, వేణుగోపాల స్వామి పాలకమండలి సభ్యులు బొడ్డు పిచ్చయ్య గౌడ్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి రేపాకుల రామకృష్ణ రజిక, గ్రామ బీసీ నాయకులు సంపాల వెంకట కృష్ణ యాదవ్, చింతపాటి శ్రీరామకృష్ణ యాదవ్ వల్ల బోయిన రామనాథం మేడేపల్లి వెంకటాచారి అధిక సంఖ్య లోబీసీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పూలను దేవతలా పూజించే గొప్ప సంస్కృతి మనది

- తెలంగాణలో పెద్ద పండుగ బతుకమ్మ పండుగ
- మాజీ జెడ్పిటిసి బానోతు కొండ



**బోనకల్, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి):** తెలంగాణలో పెద్ద పండుగలలో బతుకమ్మ పండుగ ఒకటని,దసరా పండుగ సందర్భంగా దుర్గామాత అమ్మ వారి నవరాత్రుల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు కూడా జరుపుకోవడం తెలంగాణ రాష్ట్రంలో ఆనవాయితీగా నడుస్తుందని,ఈ నవరాత్రి ఉత్సవాలను బతుకమ్మ సంబరాలను ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో పూజించుకోవాలని బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ అన్నారు.ఆయన ముందుగా దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ వారితో నవరాత్రి కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్టీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో దుర్గాదేవి మండపాలలో ఘనంగా పూజలు



**కారేపల్లి, సెప్టెంబర్ 26, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలంలో గల పలు గ్రామాలలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవార్లకు శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో నగదును అలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు.ఎంతో పవిత్రంగా నవరాత్రి ఉత్సవాలను కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారికి ఎంతో ప్రీతి పాత్రమైన రోజు శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజకు హాజరై తమ భక్తిని చాటుకున్నారు.ఉత్సవ నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంతో అర్చకులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారి విశిష్టతను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కారేపల్లి క్రాస్ రోడ్ లో పగడాల నాగేశ్వరరావు పుష్ప దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు, భక్తులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 18 లోపు మద్యం షాపుల వేలంలో పాల్గొనుటకు దరఖాస్తులు సమర్పించాలి

- ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి
- ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం
- ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ ఫీజు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-27 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి , చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు.దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు.మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు అక్టోబర్ 23న ఉదయం 11.00 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ పేర్కొన్నారు.

## సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం

- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, ఎస్సీ బీసీ కాలనీలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవార్లకు శుక్రవారం ధనలక్ష్మి అవతారంలో నగదును అలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు.ఎంతో పవిత్రంగా నవరాత్రి ఉత్సవాలను శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారికి ఎంతో ప్రీతి పాత్రమైన రోజు శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజకు హాజరై తమ భక్తిని చాటుకున్నారు.ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడంతో అర్చకులు అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారి విశిష్టతను వివరించడం జరిగింది. మాలలు ధరించిన భవాని స్వాములు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి



**కల్లూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి:** కల్లూరు లోని సబ్ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు అని నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం త్యాగం చిరస్మరణీయం. భూమికోసం భుక్తి కోసం తిరుగుబాటు చేసిన గుండె ధైర్యం కలిగిన మహిళ శక్తి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఏన్మారు శేషగిరిరావు, పెనుబల్లి శ్రీమన్నారాయణ ,తల్లాడ ఎంఈఓ దామోదర్ ప్రసాద్ లతోపాటు సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి ):** మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నళినీ శ్రీ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం సాగుతున్న పోరాటంలో ఐలమ్మ సైతం తనవంతు పాత్ర పోషించి చరిత్రలో నిలిచిపోయిందని కొనియాడారు. దొరలు,దేశ్ ముఖ్ లు, పటేల్,పట్వారీల ఆగడాలను ఎదుర్కొని పోరాటం చేసిన వీరవనిత అని అన్నారు.ఆనాడు భూపోరాటంలో,తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచిన చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు,అధ్యాపకులు ఎ.రాజేంద్ర కుమార్,పి.లక్ష్మీకాంతం,డి.పద్మావతి,వి. రామకృష్ణ, యం.రమేష్,యస్.రాజేంద్ర,జి.ప్రియ కుమార్ రెడ్డి,ఎ యూఎం కృష్ణ,కె.శాంతి ప్రియ,యుడీసీ మదర్, జస్వంత్,బుజ్జమ్మ,అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్ సాధించిన సంధ్యారాణిని సన్మానించిన సామాజిక సేవకులు షేక్ లతీఫ్



**తల్లాడ, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొర్ల సంధ్యారాణి ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన సామాజిక సేవకులు షేక్.లతీఫ్ శుక్రవారం ఆమెను శాలువాలతో సన్మానించి సత్కరించారు. కొంతనగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి ఎంబిబిఎస్ సీట్ సాధించటం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువులో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురం గ్రామ పెద్దలు మోరంపూడి మోహన్ రావు, సంధ్యారాణి తల్లిదండ్రులు బాబు, వసంత, ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమాలకి విరాళం అందించిన భూక్య సురేష్ నాయక్.



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా 29, 30,31, డివిజన్లలోని నెలకొల్పిన దుర్గామాత అమ్మవార్లను నిలిపిన కమిటీ లా వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ రూ40,000/– రూపాయలు అన్నదాన కార్యక్రమానికి విరాళంగా అందించారు. కనకదుర్గ దేవి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి సురేష్, ఎర్ర శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, విజయలక్ష్మి, రాము, సురేష్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఎర్రుపాలెం మండలం లో ఘనంగా చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఖమ్మం జిల్లా తెలంగాణ రజక సేవ సంఘం సహాయ కార్యదర్శి తలుపుల విజయబాబు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ ఐలమ్మ గారి 130 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చిట్యాల ఐలమ్మ గారి విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండి వద్ద నిర్మించాలని ఐలమ్మ గారి జయంతి వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గత 50 సంవత్సరాల నుండి రజక సోదరులకు పెన్షన్ శాంక్షన్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గౌరవ రజక సేవా సంఘం అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు మండల అధ్యక్షులు మల్లారపు బాలాజీ మాజీ అధ్యక్షులు కుడుపుగంటి ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

## గొడవర్తి రామారావు రామారావు మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శుక్రవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు,ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమా నరసింహారావు,సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధ్యక్షులు తల్లాడ రమేష్ , సెంట్రల్ ఈసీ సభ్యులు విడాల శ్రీనివాసరావు,దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు,కార్యదర్శి ముత్యం ఉప్పల్ రావు, మిర్చి శాఖ అధ్యక్షులు మాటేటి నాగేశ్వరరావు,కార్యదర్శి,యడ్లపల్లి సతీష్ కుమార్, ఎగుమతి శాఖ అధ్యక్షులు శ్రీ నల్లమల ఆనంద్,జనరల్ కార్యవర్గ సభ్యులు సిరికొండ వెంకటేశ్వర్లు,బండి సతీష్,మేడబోయిన లింగయ్య,సోమారపు సుధీర్ కుమార్,కురువెల్ల ప్రవీణ్ కుమార్, తదితర సభ్యులు పాల్గొని భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేసినారు.

# పట్టుదలతో గ్రూప్-1 సాధించిన ఖమ్మం యువతి

- డీపీఓగా ఎంపికైన ఇంజినీరింగ్,న్యాయశాస్త్ర పట్టభద్రురాలు బొప్పన అనుష
- ఎల్ఎల్‌బీలో రెండు స్వర్ణ పతకాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలతో చదివి గ్రూప్ 1 సర్వీసులో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పదవిని సాధించి రాష్ట్రానికి వన్నె తెచ్చారు. తాజాగా వెలువడిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్–1 ఫలితాల్లో ఆమె ఈ అద్భుత విజయాన్ని సాధించారు.హైదరాబాద్ ఖమ్మం యువతి బొప్పన అనుష పట్టుదలకు ప్రతిభ తోడై ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఇటీవల విడుదలైన గ్రూప్–1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 112వ ర్యాంకు, మల్టీ జోన్–1 పరిధిలో 62వ ర్యాంకు సాధించి డీపీఓగా ఎంపికయ్యారు. ఈ విజయం ఆమె కఠోర శ్రమకు, అంకిత భావానికి నిదర్శనం.విద్యా నేపథ్యం, కృషి అనుష విద్యాభ్యాసం ఒక పట్టుదలతో కూడిన ప్రయాణం.ఆమె తొలుత బీటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (న్యాయశాస్త్రం) అభ్యసించి, అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు. అందులో ఆమె ఏకంగా రెండు స్వర్ణ పతకాలను (గోల్డ్ మెడల్స్) అందుకున్నారు. ఈ విజయాల స్ఫూర్తితోనే గ్రూప్–1 పరీక్షలకు సిద్ధమై, తొలి ప్రయత్నంలోనే ఉన్నత ర్యాంకు సాధించారు. సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు అంకితభావంతో చదివిన అనుష విజయంపై ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. కాగా అంజనాద్రి రెసిడెన్సీ, వెంకట రమణ కాలనీ,గోకుల్ ప్లాట్స్, కూకట్‌పల్లి,హైదరాబాద్ లో నివాసం ఉంటున్న అనుష తల్లిదండ్రులు బొప్పన చంద్రశేఖర్ రావు, బొప్పన పద్మావతి, ఆమె భర్త ఎం.సంతోష్‌లు తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## అలుగు వాగు అడుగుకో గుంత...
## బాగుపడేది ఎప్పుడో సారో?



**ఎర్రుపాలెం: ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలంలోని మొలుగుమాడు,ఇనగాలి గ్రామాల మధ్యలో అలుగు వాగు గుంటల తేలి ప్రమాదకరంగా ఉండటంతో వాహనదారులు,ప్రయాణికులు ఇబ్బంది గురవుతున్నారు చిన్నపాటి వర్షాన్ని కూడా మనిషి లోతు నీళ్లు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని, ప్రస్తుతం అకాలవర్షల కారణంగావరద ఉధృత్తానికి వాగు కోతకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇది దశాబ్దం కాలం నుండి సమస్య కొనసాగుతుందని దీన్ని ఎవరు పట్టించుకోకపోవడంతో మరింత గోతులు ఏర్పడి ప్రమాదం పొంచి ఉన్నంది ఈప్రధాన రహదారి నుంచి గంపలగూడెం మీదగా రాకపోకలు రద్దీగా కొనసాగటం మూలాన వాహనచోదకుల రాకపోవలకు అంతరాయం ఏర్పడుతుంది.పలు రకాల పనుల నిమిత్తం ప్రజలు అటుగా ప్రయాణించాలంటే వాగు ఆటంకంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రమాదాలు సంభవించక ముందే సంబంధిత అధికారులు,స్థానిక రాజకీయ నాయకులు స్పందించి వాగుకు శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని మొలుగుమాడు పరిసర ప్రాంత ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

## దేవీ నవరాత్రుల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్26 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని కిష్టారం ఓసి లో దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం పూజలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. సింగరేణి అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి పూలమాలలు శాలువాలతో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గాదేవి కటాక్షం,అనుగ్రహం మెండుగా ఉండి, సింగరేణి మంచి లాభాల బాటలో పయనించాలని దుర్గాదేవి ఆశీస్సులు అందరిపై ఉండి అభివృద్ధి పదంలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ శాలెం రాజు,పిఓలు ప్రహ్లాద, నరసింహారావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ నాయకులు,భక్తులు ఉన్నారు.

## మధిర లో నూతన జ్యూయలర్స్ షాపును ప్రారంభించిన గంట శ్రీను దంపతులు



**మధిర, ప్రజాజ్యోతి:** మధిరలో వినాయకుని గుడి ఎదురుగా శివ జ్యుయలర్స్ షాప్ ను ప్రముఖులు గంటా శ్రీనివాసరావు ఆయన సతీమణి గంట తిరుపతమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు సమీప గ్రామ ప్రజలందరూ దసరా ఆఫర్లు వినియోగించుకోవాలని ఆయన కోరారు . కార్యక్రమంలో శివజ్యూయలర్స్ యజమాని శివ నాగేశ్వరరావు గంట తిరుపతమ్మ కోన దని కుమార్ కోన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## 15వ బెటాలియన్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**సత్తుపల్లి సెప్టెంబర్26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు పటాలములో చిట్యాల ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాలపు కమాండెంట్ యన్.పెదబాబు పాల్గొని శ్రీ చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథి అయిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంటేనే ఒక తెగువ,ఒక పోరాటం,అటువంటి తెలంగాణలో 1949వ సంవత్సరములో జరిగిన ప్రజా ఉద్యమము భారతదేశములోనే ఒక కీలక ఘట్టం,ఆనాటి సాయుధపోరాటం ప్రపంచ దృష్టినే ఆకర్షించిందంటే సామాన్యరాయులైన చాకలి ఐలమ్మ గారి పోరాటం ఆమె చూపించిన తెగువ సాయుధ పోరాటానికి ఎంతగానో స్ఫూర్తినిచ్చిందని అటువంటి పోరాటయోధురాలైన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపు ఆదేశాల మేరకు జరుపుకోవటం ఎంతగానో సంతోషాన్నిచ్చిందని వివరించారు. అటువంటి మహనీయురాలి ఆశయ సాదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ అంజయ్య, సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా,రంగారెడ్డి ఆర్.ఐ లు మరియు ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

